
**ఆమె పేరు తార. అలాంటిలాంటి అల్లాటప్పా తార కాదు, తళుకుబెళుకుల తార. ఆమె పలికితే ఏక్ తార. కులికితే తీన్ తేరా. మంచి మూడొచ్చి ఏక్టింగ్ గానీ చేసిందా, పిపీ సితారైపోవాల్సిందే. తెలుగు తెరని చింపేసింది. హిందీ కుర్రకారుని జంబల్ హాట్లతో చంపేసింది. దటీజ్ తార!**

మహా మహా సూపర్ స్టార్లు కూడా ఆమె వక్కన చిన్న వేషానికైనా చిన్నబుచ్చుకోకుండా రెడీ అయిపోతారు. పెద్ద పెద్ద డైరక్టర్లంతా ఆమె డేట్లకోసం వడిగాపులు వడుతూంటారు. ఎందుకంటే తార డేట్లుంటే చాలు ప్రొడ్యూసర్లు కోట్లకి కోట్లు కుమ్మరిస్తారు. దటీజ్ తార!

అలాంటి తారకి తీరిక దొరకడమే గగనం.

దొరక్క దొరక్క దొరికిన శలవు. అదైనా షూటింగ్ టైములో హీరోగారి కాలు బెణకడంతో మిగిలిన ఆ ఒక్క డ్యూయెట్టూ ఓ రోజు



# కోఠీలో కోలాహలం

## లక్ష్మీకుమారి.ఎన్

పోస్ట్‌పోన్ అయింది.

ఇంట్లో ఖాళీగా కూర్చున్న విషయంగానీ ఏ విలేకరికో తెలిసిందా, అంతే! ఇంటర్వ్యూలంటూ బుర్ర తినడం గారంటీ. పోనీ బయటకి ఎక్కడికైనా అలా షికారు కెళ్లొద్దామంటే అభిమానులు చుట్టుముట్టేస్తారు. షికారు సరదాకాస్తా షికారెళ్లిపోతుంది. మరి ఏం చెయ్యడం? సరదా ఎలా తీర్చుకోవడం? ఆలోచించగా ఆలోచించగా చిన్నప్పుడు బామ్మ చెప్పిన కథ గుర్తొచ్చింది. ఆ కథలో రాజుగారు తన పరిపాలనలో ప్రజలు ఎలా వున్నారో తెలుసుకోవడం కోసం మారువేషంలో బయలుదేరతాడు. తనూ మారువేషంలో బయలుదేరితే సరి అనుకుంది.

అందులోనూ ఓ ప్రాబ్లెం వుంది. రాజుగార్ని చూసినవాళ్లూ గుర్తుపట్టగలిగిన వాళ్లూ తక్కువ. అంచేత ఆయన ఏ మారువేషం వేసినా గడిచిపోతుంది. కానీ తన సంగతి అలా కాదే...

తనని చూడని కుంక హోలిండియాలో లేడు. గుర్తుపట్టని గుయ్యారంగా డంటూ వుండడు. అదీ కాకుండా తను సినిమాకి సవాలక్ష వెర్రి వేషాలూ, తిక్కవేషాలూ వేస్తుంది. ఎన్ని వేషాలేసినా అభిమానులు ఇట్టే గుర్తుపట్టేస్తారు. మరెలా?

మళ్లీ ఆలోచించింది. ప్రతి ఆలోచననీ తిరగేసింది, మరగేసింది. అలా ఆలోచించగా ఆలోచించగా తన సమస్యకి సరైన పరిష్కారం దొరికింది. అంతే ఆనందంతో ఎగిరి గంతేసింది. ఆనక తన బుర్రని తనే పొగుడుకుంటూ తయారైంది షికారుకి.

కారు ఇంట్లోనే వదిలేసింది. కాలి నడకనే బయలుదేరింది. సిటీ బస్స్టాపు కొచ్చింది. అక్కడ నుంచుంది. సిటీ బస్స్టాపులోని బీటు వీరులంతా తన వైపే చూస్తున్నారు. కానీ గుర్తుపట్టడం లేదు. తన పాచిక పారిందనుకొని సంతోషిస్తూ శకుని మామ లెవెల్లో తనలో తనే నవ్వుకుంది. 'వా టె వండ్రఫుల్ ఐడియా' అని మరోసారి అనుకుని, తనిప్పుడు ఎక్కడికి వెళితే బావుంటుందా అని ఆలోచించింది. చివరికి కోఠీకి వెళ్లాలని తీర్మానించింది.


క్లాస్గా సిటీ బస్సెక్కింది. యమాక్లాస్గా కోఠీలో దిగింది. కిటకిటలాడిపోయే కోఠి సెంటర్లో వగలమారి తార వయ్యారా లొలికిస్తూ ఇలా దిగిందంటే చాలు, అలా ఈగల్లా ముసిరిపోవాలి జనం. దటీజ్ రూల్. ఎ రూల్ ఈజ్ రూల్ ఎండ్ ఎ రూల్ ఫర్ ఆల్. కానీ ఆమెవైపు చూసి కూడా ఎవరూ గుర్తుపట్టడం లేదు. తన పక్కనే రాసుకుపోయేవాళ్లు రాసుకుపోతున్నారు, దూసుకుపోయేవాళ్లు దూసుకుపోతున్నారు, తోసుకుపోయేవాళ్లు తోసుకుపోతున్నారు. కానీ ఎవ్వరూ పోల్చుకోవడం లేదంటే దానిక్కారణం ఆమె వేసుకున్న బురఖా. ఆ బురఖాలో వున్న సుఖం ఆమెకి అప్పుడుగానీ అర్థం కాలేదు.

ఆనందంగా కోఠి అంతా తిరగడం మొదలుపెట్టింది. ఎదురుగా ఓ జామకాయల బండి కనిపించింది. ఆ బండివాడితో రకరకాలుగా బేరాలాడింది. బండివాడు విసుక్కుంటూంటే తారకి సరదావేసింది. మరింత విసిగించింది. వాడి విసుగుని ఎంజాయ్ చేసీ చేసీ తనకీ విసుగనిపించాక ఓ జామకాయ కొనుక్కుంది. జామ్ జామ్ అంటూ జామ్కాయ్ తింటూ 'షికారు' కార్యక్రమాన్ని కొనసాగించింది.

రంగుతిలకాల డబ్బా కొంది. చెమ్కీ చెప్పులూ, అద్దాల రైకలూ, గిల్టుగాజులూ ఇలా కనిపించినవన్నీ గీసి గీసి బేరాలాడి మరీ కొన్నది. వుల్ల ఐస్ తిన్నది. వుల్ల ద్రాక్ష తీసుకుంది. ఎంచక్కా ప్లాట్ఫారం మీద పానీపూరీ లాగించేసింది. తినాలనిపించినవన్నీ ఏ మాత్రం సంకోచం లేకుండా తినేసింది. తీర్చుకోవాలనిపించిన ముచ్చట్లన్నీ తీర్చేసుకుంది.

తిని తినీ పొట్ట బరువెక్కింది. తిరిగి తిరిగీ కాళ్లు నెప్పులెక్కాయి.

వన్సపానే టైమ్... జస్ట్ బిఫోర్ ఫైవ్ ఇయర్స్... తను సినిమా వాళ్ల కళ్లల్లో పడకముందు, కంపెనీ కమలాబాయి చేతుల్లో పడకముందు... ఈ కోఠీ ఈ వుల్ల ఐసూ, ఈ పానీపూరీ... ఈ పావలా



## స్టేజీ మీద చంద్రముఖి

ఈ చంద్రముఖి లేటెస్ట్ 'దేవ్దాస్'ను గాఢంగా ప్రేమించిన చంద్రముఖి-అంటే మాధురీనే. అంటే 'దేవ్దాస్'ను రెండున్నర గంటల నాటకంగా వేసినప్పుడు సైతం, మాధురి చంద్రముఖి పాత్ర చేయాలనేది ప్రపోజల్. ఈ ప్రాజెక్టు ఈ ఏడాది మార్చి నెలలో రూపు దిద్దుకుంటుంది. ఇందులోనూ పాటలుంటాయి కనుక, మాధురి తప్పకుండా చేస్తుందనే అందరూ అనుకుంటున్నారు. దీనికి రెండు దశాబ్దాల క్రితం లిమ్కా రికార్డ్ సాధించిన ఎల్. ఆనంద్ సంగీతం సమకూరుస్తాడు.

పొడర్లూ అన్నీ లగ్జరీస్. కొనుక్కునే యోగ్యత లేక కళ్లతోనే ఎంజాయ్ చేసి అక్కడితోనే ఆనందపడిపోయేది. మరిప్పుడు? అయిదడిగితే పది పారెయ్యగలదు. సెంటర్లో నిలబడితే చాలు కోఠీకి కోఠీయే అదిరిపోవాలి. దటీజ్ తార. తను తార అనే విషయం ఇట్టా తెలిస్తే చాలు అట్టా విరగబడి పోవలసిందే వీరాధివీరులంతా. దటీజ్ తార. అడుగువెయ్యాలేగానీ మడుగులొత్తడానికి జంట నగరాల జనాలంతా తొక్కిసలాడుకుపోవాలి. దటీజ్ తార. అలా ఒకటికి పదిసార్లు తను ఫేమస్ ఫిలింస్టార్ అనే మాట గుర్తుచేసుకోగానే తన లెవెల్కి తగిన ఝలక్ ఒకటిస్తే తప్ప తనేంటో అర్థం కాదనిపించింది. ఎలాంటి ఝలక్ ఇస్తే బాగుంటుందా అని ఆలోచించింది. ఆలోచించాలే గానీ ఐడియాలకి అడ్డమేముందీ!

ముఖానికి అడ్డంగా వేళ్లాడుతున్న గుడ్డని వెనక్కి తలమీదకి వేసుకుంది. తన ఫేసు అందరికీ సరిగ్గా కనిపిస్తోందని కన్ఫం చేసుకుని ముందుకు నడిచింది. ఆపరేషన్ ఫేస్ వాల్యూ స్టార్టయింది.

తిన్నగా జామ్కాయ్ల వాడి దగ్గరకెళ్లింది. ఓ కాయని తీసుకుని అడిగింది. "ఇదెంత?"

"నేనెంత చెప్పినా నువ్విచ్చేది అర్ధరూపాయేగా... ఆఠణా చాలు."

"మరీ ఆఠణా చాలా... నా మొహం చూసి చెప్పు."

"ఏముందిలే చూడ్డానికి.. ఆ కాయక్కడెట్టెళ్లు."

మరీ అంత రూడ్గా చెప్పేసరికి ఇంకోమాట మాట్లాడకుండా ముందుకెళ్లిపోయింది. ఎదురుగా వుల్ల ఐసువాడు కనిపించాడు. వాడి దగ్గర ఇంకో ఐసుకొంది. వాడు ఆమె ముఖంలోకి తదేకంగా చూస్తూండటాన్ని గమనించింది. వాడి ముఖంలో ఏదో అనుమానం కూడా వున్నట్లు ఆమెకి అనుమానం వచ్చింది. వాడలా చూస్తూనే... "కైకో గే బిందియా లగాయీ సో, మనం బొట్లు పెట్టుకోకూడదు. ముందా స్టిక్కర్ తీసెయ్." అన్నాడు.

కిక్కురుమనకుండా స్టిక్కర్ తీసేసింది. "మాఫ్ కర్నా భై" అంటూ ముందు కెళ్లిపోయింది.

పానీపూరీ వాడిని ట్రై చేద్దామని అక్కడికెళ్లింది. వాడిని మాటల్లోకి దించింది. వాడుత్త మాటలపోగు. ఆమె విన్నంతసేపూ సొల్లు కబుర్లు చెప్పాడు. అలా అలా మాటల్లోంచీ మాటలు మాటలు మారుస్తూ మారుస్తూ చివరికి "అలా ఇందిరా పార్కుదాకా పోయొద్దాం" అంటూ ఓ రాయి వేశాడు. ఇంకాసేపు అక్కడే వుంటే కంటి చూపుతోనే రేపు చేసి పారేసేలా వున్నాడనుకుంటూ అక్కడనించీ బిచాణా ఎత్తేసింది.

తనని చూడగానే కుమ్ములాటలూ తొక్కిసలాటలూ జరిగిపోవాల్సింది, మరి

ఇలాగైందేంటబ్బా అనుకుంటూ ఎదురుగా కనిపించిన ఓ చవకబారు బట్టల కొట్టులో దూరింది. బట్టల కొట్టువాడితో బేరం మొదలెట్టింది. వాడు బేరం చెబుతూనే బట్టలు చూపించే నెపంతో వేళ్లు తగిలించడానికి తెగ తంటాలు పడుతున్నాడు. వాడి అవస్థలు చూసి లోపల్లోపలే నవ్వుకుంది. వాడు వేళ్లు తగిలించినా చూసీ చూడనట్లు ఊరుకుంది. వాడు కాలు తగిలిస్తే అంటీముట్టనట్లు ఉండిపోయింది. తనెవరన్నది తన నోటితో చెప్పకుండా అతనే గుర్తుపట్టేలా చేసి ఝలక్ ఇవ్వాలని ఆమె... ఆమెనెలాగైనా మాటల్లో మరిపించి ముగ్గులోకి దింపాలని అతను. ఇలా ఇద్దరూ అరగంటసేపు నానా ఎత్తులూ ఎత్తారు.

చివరికి ఆమె ఉత్తమాటలే తప్ప వర్కౌటవ్వదని అతనికి తెలిసిపోయింది. అందుకే ఆమెమీద ఇంట్రెస్టు చచ్చింది. చిరాకు హెచ్చింది. వేరే కస్టమర్ వస్తే అటువైపు ఎక్కువ ఇంట్రెస్టు చూపించడం మొదలెట్టాడు.

తార పరిస్థితీ అలాగే తయారైంది. ఎన్ని ట్రయల్స్ వేసినా వాడి గొడవ వాడిదే తప్ప తనంతటి సూపర్ హీరోయిన్ని గుర్తుపట్టలేక పోతున్నాడు అమాయకుడు అనుకుంది. అయినా ఆశ చావలేదు. చివరి ప్రయత్నంగా అడిగింది.

"నీ కిష్టమైన హీరోయిన్ ఎవరు?"

ఆమెని తేరిపార చూస్తూ అన్నాడు- "నువ్వు మాత్రం కాదు."

"నేను ఎందుకవుతానుగానీ నీకు ఏ హీరోయిన్ నచ్చుతుంది చెప్పు."

"చెప్పడానికేముందీ... తార."

"ఏంటీ నీ ఫేవరేట్ హీరోయిన్ తారా?"

"ఎస్, తార."

"ఇప్పుడు నువ్వెవరితో మాట్లాడుతున్నావో తెలుసా?"

"యెహే నీతోనే మాట్లాడుతున్నాను" అతనికి చిరాకేసింది.

తారకి ఆశ్చర్యం వేసింది. తన అభిమాని తననే గుర్తుపట్టలేకపోవడమా... ఇన్సల్ట్ అనుకుంది.

"ఒకవేళ తార నీ షాపుకొచ్చిందనుకో... అప్పుడేం చేస్తావ్?"

"ఏం చేస్తానా... ఈ షాపు షాపే ఇచ్చేస్తాను... అంతెందుకు అడగాలే గానీ ఈ కోటీ మొత్తం రాసిచ్చేస్తాను. నా ప్రాణాలు కావాలన్నా ఆనందంగా ఇచ్చేస్తాను."


తారకి ఆశ్చర్యం తెగ పెరిగిపోయింది.

"ఏది నా మొహంలోకి చూసి చెప్పు" అంది.

"ఏంటి నీ మొహంలోకి చూసి చెప్పేది... నీ కోతి మొహం నువ్వూనూ" అంటూ ఆమె మొహంలోకి చూసి పళ్లికిలించాడు.

దాంతో ఆమెకి తిక్కరేగిపోయింది. తిమ్మిరెక్కిపోయింది. అంతే బురఖాని తీసిపారేసింది. అప్పుడైనా జీవుడు గుర్తుపట్టకపోతాడా అన్నది ఆమె ఆఖరి ఆశ.

తారక్కూడా ఆ చీరని లాగిపారేద్దామన్నంత ఆవేశం అయితే వచ్చింది గానీ మూడోమనిషి వుండటంతో మూడు మార్చేసుకుంది. ఆ షాప




వాడిని రాయడానికి వీలుకాని భాషలో బండ బూతులు తిడుతూ విసవిసా రుస రుసలాడుతూ బయటికొచ్చేస్తూంటే షాపువాడు ఆమె బురఖాని ఆమెకి తిరిగివ్వబోయాడు. ఆమె తీసుకోలేదు. తన సినిమా రిలీజైన రోజే బ్లాకులో టిక్కెట్టుకొని మరీ మార్నింగ్ షో చూసే వీరాభిమాని... థియేటర్ దగ్గర తన కటౌట్ పెట్టి దానికి తను పూజలు చేస్తూ తనలాంటి వాళ్లందరూ పూజలు చెయ్యడానికి వీలుగా పూజారిని జీతం ఇచ్చిమరీ ఎరేంజ్ చేసే ఘోర వీరాభిమాని, వీర ఘోరాభిమాని సైతం తనని గుర్తు పట్టలేకపోయాక ఆ బురఖా వుంటే ఎంత ఊడితే ఎంత అందుకే దాన్నక్కడే వదిలేసి చక్కాపోయింది.

ఆమె అలా విసవిసా కసకసా బిసబిసా నడిచీ నడిచీ చివరకి గసపోసుకుంటూ ఓ చోట ఆగిపోయింది. ఆమె ఆవేశం ఆశ్చర్యం ఆయాసం అన్నింటికీ కారణం అదే, అంత పెద్ద వీరాభిమాని తనని ఎందుకు గుర్తు పట్టలేకపోయాడు? ఎక్కడ జరిగింది మిస్టేక్? ఎందుకొచ్చింది మిస్ అండర్‌స్టాండింగ్? వాట్ ఈజ్ రాంగ్ విత్ హిమ్? పోనీ ఒక్క షాపువాడు గుర్తుపట్టలేకపోతే దద్దమ్మ అనుకుని సద్దుక పోవచ్చు. జాంకాయలోడు... ఐసు బండోడు.. పిప్పీసులోడు... ఎవరూ గుర్తుపట్టలేకపోయారు. వాళ్లందర్నీ కూడా దద్దమ్మలే అనుకుంటే తనకంటే పెద్ద దద్దమ్మ ఇంకొకత్తుండదు. మరిలా ఎందుకైంది? ఎందుకైంది? ఏమిటీ విచిత్రం? ఆలోచించీ ఆలోచించీ మోకాలు నెప్పెట్టడం మొదలెట్టింది. ఎదురుగా వున్న మెడికల్ షాపుకెళ్లి మందుబిళ్ల కొనుక్కొంది. దాన్ని కూల్‌డ్రింక్‌తో మింగింది. కాసేపటికి నెప్పి తగ్గింది. మళ్లీ ఆలోచించడం మొదలుపెట్టింది.

అలా ఆలోచించగా ఆలోచించగా ఫ్లాష్‌లా వెలిగింది. ఎస్. తను మేకప్ వేసుకోలేదు. ఎంత అభిమాని అయితే మాత్రం ఏ మాత్రం మేకప్ లేకుండా సర్‌ప్రయిజ్ విజిట్ కొచ్చేస్తే పాపం కంగాలైపోయి కంగారుపడిపోయి గందరగోళం అయిపోడా అని సర్దిచెప్పుకుంది. తిన్నగా ఇంటికి వెళ్లిపోయింది.

తనే మేకప్ వేసుకుంటే సరిగ్గా కుదురుతుందో లేదోనని అనుమానించి తన రెగ్యులర్ మేకప్‌మేన్‌ని పిలిపించుకుంది. సరిగ్గా సినిమాల్లో చేసినట్లుగానే మేకప్ చెయ్యమంది. కాస్ట్యూమ్స్ కూడా సినిమా స్టైల్లో వేసుకుందామనుకుంది గానీ మరీ ఎక్కువౌతుందేమోనని ఊరుకుంది. అందుకే, చీరనే కాస్త స్టైలిష్‌గా కట్టుకుంది. నిలువుటద్దంలో పైనించీ కిందకీ కిందనించీ పైకి ఒకటికి వదిసార్లు సరిచూసుకుంది. అప్పటిగ్గానీ ఈసారి షాపువాడు ఖచ్చితంగా గుర్తుపడతాడన్న నమ్మకం కలగలేదు. ఆ నమ్మకం కలిగాక ఇంకోసారి సరిచూసుకుని మళ్లీ కోఠీకి బయలుదేరింది.

మళ్లీ అదే బట్టలకొట్టు ముందు కారులో దిగింది. షాపువాడు ఎంతో గౌరవంగా రిసీవ్ చేసుకున్నాడు. ఆమె కూర్చోబోయేముందు కుషన్ సీటుని మరోసారి దులిపాడు. కూర్చున్న తరువాత ఫాను వేశాడు. ఆమె కాస్త నుదురు తుడుచుకోవడాన్ని గమనించి ఫాను స్పీడు పెంచాడు. అడక్కుండానే కూల్‌డ్రింక్స్ తెప్పించాడు. అడక్కుండానే పట్టుచీరలన్నీ తెచ్చి

ముందువరిచాడు. ప్రతి చీరనీ ఆమెని భుజంమీద వేసుకొమ్మని ఆ చీర ఆమెకి ఎందుకు సరిపోతుందో ఎలా నప్పుతుందో ఆమె అందానికి అదెలా ఒప్పుతుందో వైనవైనాలుగా వర్ణించాడు. మధ్య మధ్యలో ఆమెవైపు దొంగచూపులూ, అనుమానం చూపులూ, ఆరాధనా చూపులూ చూడ్డం కూడా గమనించింది. ఒకటి రెండుసార్లు ఏదో అర్థమైనవాడిలా తలాడించడం కూడా గమనించింది.

అన్నీ చేస్తున్నాడుగానీ తనని మాత్రం గుర్తుపట్టడం లేదు. మధ్యలో ఒకటి రెండుసార్లు 'మీ రీ చీర కట్టుకుంటే సినిమా స్టార్ తారలా వుంటార'నికూడా అన్నాడు. కానీ తనే తార అని మాత్రం గుర్తుపట్టడం లేదు. 'హా! హతవిధీ ఏమి ఈ వైపరీత్యమూ' అనుకొని ఆశ్చర్యపోయింది.

అయినా సరే పట్టువదలని విక్రమార్కుణ్ణి తలుచుకుని తనకి తానే వెన్ను తట్టుకుంది. తనంతట తానే మళ్లీ తార టాపిక్ తెచ్చింది. అతను తారనీ తార నటననీ తెగ పొగిడాడు. అతనలా పొగుడుతుంటే ఆమెకి అంబారీ ఎక్కినంత ఆనందంగా వుంది. కానీ బైది సేమ్ టైమ్ ఆమెని గుర్తుపట్టలేకపోయినందుకు అంతకంతా ఆశ్చర్యంగానూ వుంది.

కొత్తగా రిలీజైన పిక్చర్ గురించి అడిగింది. అతను దాని గురించి మాట్లాడుతూ మాట్లాడుతూ ఆమెవంక చివరిసారిగా అనుమానంగా చూశాడు. విషయం అర్థమైనవాడిలా తలకూడా ఊపాడు. దాన్ని చూసిన తార దార్లోకొచ్చాడురా దానయ్య అనుకుంది. అందుకే అడిగింది- "నేను తారలాగా లేనా?"

అతను వెంటనే అన్నాడు, "ఏస్ మేడం మీరు సరిగ్గా తారలాగే వున్నారు."

"వుండటం ఏమిటి నేనే తారని."

"ఈజిట్?" తెగ ఆశ్చర్యం నటిస్తూ అన్నాడు. "మేడం మీరు సరిగ్గా నా మొహంలోకి చూసి చెప్పాలి."

"ఏమిటది?"


"సరిగ్గా చూసి చెప్పండి... నేను చిరంజీవిలాగా లేనూ?"

ఆమె అయోమయంగా చూస్తూండగా అతను చెప్పడం కంటిన్యూ చేశాడు, "నన్ను తెలుగులో చిరంజీవి అంటారు. హిందీవాళ్లు అమితాభ్ బచ్చన్ అంటారు. అదే తమిళంలో అయితే రజనీకాంత్ అని కూడా అంటారు."

అతనలా వెక్కిరిస్తూంటే తారకి తిక్కరేగిపోయింది. వెంటనే విసాడింపుగా లేచింది. అదే ఊపులో "ఈడియట్, ఫూల్.. డండర్ హెడ్" అంటూ నోటికొచ్చినంతా తిట్టేసి లేచింది తార. ది గ్రేట్ తార!

ఆమె వెళ్లిపోతుండగా వెనకనించీ వినిపించింది - "అయాం సారీ మేడమ్."

దార్లో వడ్డట్లున్నాడ్రా దానయ్య అనుకుంటూ వెనక్కి తిరిగింది.



### ఐశ్వర్యారాయ్‌కి సింహాసనం

దర్శకురాలు కల్పనాలాజ్మీ తీస్తున్న కొత్త చిత్రం పేరు 'సింహాసన్.' గత కొంత కాలంగా ఈ చిత్రానికి తగిన హీరోయిన్‌ను తెగ వెతుకుతున్నదిట కల్పన. చివరికి ఆమె అన్వేషణ పూర్తయి, ప్రధానపాత్ర చేసేందుకు ఐశ్వర్య అయితే బాగుంటుందనిపించిందిట. ఐశ్‌కు ముందు, కల్పన సంప్రదించిన నటీమణులు డింపుల్‌కపాడియా, మనీషాకోయిరాలా, కరిశ్మాకపూర్. మరి వాళ్లందరూ కాదన్న పాత్రను ఐశ్వర్య ఎందు కొప్పుకున్నట్లో?

షాపువాడు వినయంగా అన్నాడు. "సారీ మేడం మీరెవరన్నది తెలియక..."

"ఆఁ, తెలియక?"

"మిమ్మల్ని సరిగ్గా గుర్తుపట్టలేకపోవడంతో..."

"ఆఁ ఆఁ గుర్తుపట్టలేకపోవడంతో."

"నోటికొచ్చినట్లల్లా మాట్లాడాను."

"ఓ.కె. ఇట్సాల్‌రైట్... ఇప్పటికైనా గుర్తుపట్టారుకదా అదేచాలు." ఆనందంగా చెప్పింది.

"మేకప్ లేకపోయేసరికి..."

"ఎవరో ఆర్డినరీ కస్టమర్ అనుకున్నారు, అంతేగా?"

"కరెక్ట్ మేడమ్."

అతనలా అనగానే తార మనసు ఆనందంతో గంతులేసింది. 'ఎస్, దటీజ్ తార' అని మరోసారి అనుకుంది.

షాపువాడు వినయం పాళ్లు మరికాస్త పెంచి "తీసుకోండి, మేడమ్" అంటూ ఆమె అంతకుముందు వదిలేసి వెళ్లిన బురఖాని ఆమె చేతుల్లో పెట్టాడు.

దాన్ని చూడగానే తారకి నషాళానికి అంటింది. దెబ్బతో ఒరిజినల్ లాంగ్వేజీకి దిగిపోయింది. "యెదవ నాయాల యెదవ నాయాలాని... బొక్కలో బురఖా గుర్తుందిగానీ నేను గుర్తు లేనంట్రా... మళ్లీ అభిమానంట అభిమానాని... ఈడి అభిమానం బొగ్గులైపోనూ." అంటూ కారుకూతలు కూసింది. చివరికి కారు కూతలు చాలక బస్సు కూతలు కూడా కూసి మరీ బురఖాని షాపువాడి ముఖానికేసి కొట్టింది. అదే ఊపుమీద చరచరా బైటకి నడిచింది.

ఆ వేడిలో... ఆ ఉక్రోషంలో... ఆ కసిలో అనుకోకుండా మెట్ల మీద హై హీల్స్ స్లిప్ అయింది. అంతే...

మెట్ల మీద దొర్లుకుంటూ దొర్లుకుంటూ కిందపడింది.

అంతే...

ఆ దొర్లడంలో ఆమె పైట జారిపోయి జాకెట్ బయటపడింది.

అంతే...

ఆ దొర్లడంలో ఆమె చీర మోకాళ్లపైకి లేచిపోయింది.

అంతే...

బట్టల కొట్టువాడు ఆశగా, ఆబగా, ఆత్రంగా... విందుగా బహువసందుగా చూస్తున్నాడు. అలా చూస్తుండగా చూస్తూండగా తళుక్కున మెరిసిందో మెరుపు. అరటి బోదెల్లాంటి ఆ తొడలు... జాకెట్లోంచి అరకొరగా బయటపడ్డ ఆ అర్ధచంద్రాకృతులు... ఎక్కడో చూసినట్లనిపించింది. అనిపించడం ఏమిటి సెవెంటీ ఎమ్మెం స్క్రీన్‌మీద ట్వంటీవన్ ఇంచెస్ బుల్లి తెరమీద తను రోజూ చూసేవే. అనుమానం లేదు దటీజ్ తార.

ఆ కొట్టువాడేం కర్మ కోటీ కోటీ అంతా గుర్తుపట్టేసింది.

అంతే... మరుక్షణంలో ఆ కొట్టుముందు తొక్కిసలాట.

■